

మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## సంక్షేమ సర్కారుకు..
# అండగా నిలవాలి

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో చేరిన పలు పార్టీల నేతలు


బొల్లారం, అక్టోబర్ 22: సీఎం కేసీఆర్ ప్రజా మ్యానిఫెస్టోకి ఆకర్షితులై బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లోకి స్వచ్ఛందంగా పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు చేరుతున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం బొల్లారం మున్సిపాలిటీకి చెందిన నాయకులు, కార్యకర్తలు దాదాపు 200మంది బీజేపీని వీడి మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మున్సిపల్‌శాఖ అధ్యక్షుడు హనుమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రజా మ్యానిఫెస్టోను రూపొందించారన్నారు. గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి కేవలం తొమ్మిదేండ్లల్లో చూపించిన సీఎం కేసీఆర్ పాలనను ముచ్చటగా మూడోసారి ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు.



పూరీ జగన్నాథుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అర్చకుల ఆశీస్సులు అందుకుంటున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

### పూరీ జగన్నాథుడి సన్నిధిలో ఎమ్మెల్యే పూజలు...

మున్సిపల్‌లోని వైఎస్ఆర్ కాలనీ పూరీ జగన్నాథ ఆలయాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి స్థానిక నాయకులతో సందర్శించారు. ఈ సందర్భంగా దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అర్చకుల ఆశీస్సులు అందుకున్నారు. సీఎం కేసీఆర్ హయాంలో మరోసారి సంక్షేమ ప్రభుత్వం ఏర్పడాలని స్వామి వారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం స్థానిక పోచమ్మ బస్తీలోని మండపంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, కౌన్సిలర్లు చంద్రయ్య, బీరప్పయాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న సోలక్‌పల్లి నాయకులు

### అభివృద్ధి, సంక్షేమం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం

జిన్నారం, అక్టోబర్ 22: అభివృద్ధి, సంక్షేమం మరింత ముందుకు వెళ్లాలంటే రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం సోలక్‌పల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు పోచయ్య, జీతయ్య, మల్లేశ్, లక్ష్మణ్, సత్తయ్య తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీటీసీ స్వాతిప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాములుయాదవ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, సుధాకర్ యాదవ్, చెక్క కృష్ణాగౌడ్, శాంతావర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు మైనార్టీల మద్దతు

పటాన్‌చెరు, అక్టోబర్ 22: పటాన్‌చెరు బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి పటాన్‌చెరు పట్టణంలోని ముస్లిం మైనార్టీలు మద్దతు తెలిపారు. ఆదివారం పటాన్‌చెరు పట్టణంలోని అక్కన్ వంశస్తులు ఏర్పాటు చేసిన సమావేశంకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కన్ వంశస్తులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమతో పాటు తమ బంధువులు, స్నేహితులందరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. ఎమ్మెల్యేను గొప్ప మెజార్టీతో గెలిపించేందుకు ప్రచారం సైతం చేస్తామని హామీనిచ్చారు. అక్కన్ వంశస్తులకు ఎమ్మెల్యే అండగా ఉంటూ వారి అభివృద్ధికి పాటుపడ్డారని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు అఫ్జల్ అలీ తదితరులు పాల్గొన్నారు.



ముస్లిం మైనార్టీలతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## బగలాముఖి శక్తిపీఠంలో లక్ష హరిద్రార్చన

**అమ్మవారిని దర్శించుకున్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి**



బగలాముఖి శక్తిపీఠంలో మంగళ హారతి తీసుకుంటున్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

శివ్వంపేట, అక్టోబర్ 22: శివ్వంపేట బగలాముఖి శక్తిపీఠంలో మూడు రోజుల పాటు అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మశ్రీ శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా సోమవారం బగలాముఖి శక్తిపీఠంలో 108 మంది సువాసినులతో లక్ష హరిద్రార్చన పూజా కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ శాస్త్రుల వెంకటేశ్వరశర్మ సమక్షంలో నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు. అనంతరం భక్తులకు జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా పబ్బఅంజయ్య-రామవ్వల జ్ఞాపకార్థం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కోఆప్షన్ మన్సూర్, ఆత్మకమిటీ చైర్మన్ గౌరె వెంకట్‌రెడ్డి, పబ్బ రమేశ్ గుప్తా, బీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం, సర్పంచ్‌లు పత్రాల శ్రీనివాస్‌గౌడ్, గైనిబైటి శ్రీనివాస్‌గౌడ్, పెంజర్ల శ్రీనివాస్ యాదవ్, ఉపసర్పంచ్ పద్మవెంకటేశ్, సీనియర్ నాయకులు కృష్ణారావు, బీసీసెల్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, వాకిటి శ్రీనివాస్‌రెడ్డి, వంజరి కొండల్, వేద పండితులు, భక్తులు తదితరులున్నారు.



లక్ష హరిద్రార్చనలో పాల్గొన్న 108 మంది సువాసినులు

## బీజేపీకి ఎదురుదెబ్బ

**మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ముంతాజ్ రాజీనామా**



ఎం.ఏ.ముంతాజ్

నారాయణఖేడ్, అక్టోబర్ 22: నారాయణఖేడ్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం సంగప్ప పేరును ఖరారు చేసిన వేళ నారాయణఖేడ్‌లో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నారాయణఖేడ్ పట్టణానికి చెందిన పార్టీ జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎంఏ ముంతాజ్ ఆదివారం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి ఎం.విజయపాల్‌రెడ్డి ప్రధాన అనుచరుడైన ముంతాజ్ గతంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమితులు కాగా, ఎంపీటీసీగా కూడా ఎన్నికయ్యారు. పార్టీలో చురుకైన పాత్ర పోషించే ముంతాజ్ రాజీనామాతో ముఖ్యంగా నారాయణఖేడ్ పట్టణంలో బీజేపీ క్యాడర్‌పై ప్రభావం పడే అవకాశం ఉందనే అభిప్రాయాలున్నాయి. మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డికి బీజేపీ టికెట్ దక్కకపోవడంతోనే ముంతాజ్ రాజీనామా చేసినట్లు చర్చించుకుంటున్న నేపథ్యంలో మరికొంత మంది నాయకులు బీజేపీని వీడే అవకాశాలున్నట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉంటే త్వరలో తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తానన్న ముంతాజ్ రాజీనామా లేఖను అధిష్టానానికి పంపనున్నట్లు తెలిపారు.

## ఘనంగా దేవీ శరన్నవరాత్రులు



అల్లాదుర్గంలో దీపోత్సవం..

అల్లాదుర్గం, అక్టోబర్ 22: దేవీ శరన్నవరాత్సోవాలు మండలంలో ఘనంగా కొనసాగుతున్నాయి. అల్లాదుర్గం, రెడ్డిపల్లి, గడిపెద్దాపూర్ గ్రామాల్లో మండపాల్లో ప్రతిష్టించిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అల్లాదుర్గంలో ప్రతిష్ఠించిన దుర్గామాత మండపం వద్ద శుక్రవారం రాత్రి దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపారాధన చేశారు. అల్లాదుర్గంలో కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనిల్ కుమార్‌రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు అంజి యాదవ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు దశరథ్ తదితరులు న్నారు.